بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ　　نحمدہٗ ونصلی علیٰ رسولہ الکریم　　وعلیٰ عبدہ المسیح الموعود

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 25.11.2016 (Telugu)**

**ప్రతి శాఖ అన్ని విధాలా ఆలోచించుచు పూర్తిగా గమనించి, గ్రహించి నిర్ణయము తీసుకోవలెను. ప్రత్యేకంగా ప్రతి పదవిదారుడు, ప్రతి అహ్మదీ ప్రపంచమునకు ఆదర్శముగా మారవలెను బాధ్యత పదవిదారులది మాత్రమే కాదు, ప్రతి అహ్మదీ బాధ్యుడేనని ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలెను. పరస్పర సంబంధములలో చెప్పకోదగ్గ ఆదర్శమును నెలకొల్పుట, నీతి నిజాయితీని పాటించుట, తమ ఉత్తమ ప్రవర్తనలను ఉన్నత స్థితికి చేర్చుట అతని కర్తవ్యము.**

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 25.11.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అన్నిసా అధ్యాయములోని 136వ సూక్తిని పఠించిరి.

یاایھا الذین اٰمنوا کونوا قومین بالقسط شھداء للّٰہ ولو علی انفسکم او الوالدین والاقربین ان یکن غنیا او فقیرا فاللّٰہ اولیٰ بھما فلا تتبعوا الھویٰ ان تعدلوا وان تلوٗا او تعرضوا فان اللّٰہ کان بما تعملون خبیرا۔

(అన్నిసా:136) అనగా ఓ విశ్వాసులారా! మీకు, మీ తల్లిదండ్రులకు, మీ బంధుమిత్రులకు గాని విరుద్ధముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటింపుము. అల్లాహ్‌కు సాక్షులుగా నుండుము. ఎవ్వరినుద్దేశించి సాక్ష్యమివ్వబడినదో వారు కలవారైనను, లేనివారైనను, వారిరువురి ఉత్తమ హితోషి అల్లాహ్ తుచ్ఛ కోరికలను మీరు అనుసరించుచున్నంత వరకు మీరు న్యాయ సమ్మతముగా ప్రవర్తించ లేరు. మీరు సాక్ష్యమును దాచి సత్య ప్రకటనమునకు అవరోధము కలిగించినచో మీరు చేయుచున్న దంతయు అల్లాహ్ నిశ్చయముగా బాగుగా తెలుసుకొనుము.

ఇస్లామీయ బోధనలో ప్రపంచ సమస్యలకు పరిష్కారము గలదని మనము ప్రపంచమునకు తెలుపుచున్నాము. ఇందుకు మనము పవిత్ర ఖుర్ఆన్ బోధనలను ప్రవేశపెట్టుతాము. నేటి సమస్యలకు మీరు ఏ పరిష్కారము చూపుచున్నారని కెనడాలో ఒక జర్నలిస్ట్ నన్ను ప్రశ్నించెను. నేను అతనికిట్లు చెప్పితిని. ప్రాపంచికులైన మీరు, మీ పెద్ద శక్తులు తమ దృష్టిలో సమస్యలను పరిష్కరించుటకు, ప్రపంచములో శాంతిని స్థాపించుటకు, ఉగ్రవాదమును అరికట్టుటకు తమ సంపూర్ణ ప్రయత్నములు చేసినను సమస్యలు అటులనే యున్నవి. జరగని ఒక్క ప్రయత్నమే మిగిలియున్నది. అనగా ఇస్లామీయ బోధన ప్రకారము దాని పరిష్కారము. దీని గురించి మీరు మౌనము పాటిస్తారు. ఈ ఆదేశములలో ఏదేని ఆచరణీయ వాస్తవము యున్నచో మొదట ముస్లిం దేశములు తమ సంస్కరణ చేసిచూపాలని అప్పుడు ఏ పత్రికాకారుడు నాతో అనలేదు. కాని వారి ఆలోచనలలో ఈ ప్రశ్న రావచ్చును. వచ్చుచున్నది కాచ్చును. అందుకే నేను అధిక శాతం ఇతరుల ముందు చేసే ఉపన్యాసములలో మొదట ముస్లిముల స్థితిని ప్రస్తావించిన తరువాత ఈ శక్తులకు తమ చిత్రమును చూపుతాను. ఇంకా ఆయా పత్రికాకారుల ముందు, ఇంటర్వ్యూలలో ఇట్లు కూడ తెలుపుతాను. దీనిని ముస్లిములు పాటించకపోవడం కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య నిదర్శనమే. ఎందుకనగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు స్పష్టపరచిరి. ముస్లిములు ఒకప్పుడు ఇస్లామీయ బోధన యదార్థమును విస్మరించి తమ మానసిక కోరికలు, తమ స్వార్థములకు ప్రాధాన్యతనిత్తురు. ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు వారి నిజమైన దాసుడు అవతరించును. ఈ ప్రస్తావన పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ గలదు. వారి ఆవతరణ కాలపు చిహ్నములు ప్రవిత్ర ఖుర్ఆన్‌లో కూడ ప్రస్తావించబడినవి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఎంతో స్పష్టముగా వివరించి చెప్పినారు. కనుక ఒక అహ్మదీ ఈ పరిస్థితులలో ఇబ్బంది పడకుండా సంతోషించదగ్గ స్థానమిది. ముస్లిముల స్థితి, ముస్లిం పండితుల స్థితి గూర్చి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి పూర్తయినది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి రెండవ భాగమును పూర్తియినవారిలో మనము యున్నందున, అల్లాహ్ తఆలా పంపిన అవతారుని, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి

వసల్లం నిజమైన దాసుడు మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌ను నమ్మినవారిలో యున్నందున అహ్మదీయులైన మనము ఆనందముగా యున్నాము. కాని ఈ విషయము మాత్రమే మనము మన లక్ష్యమును చేరుటకు సరిపోవునా? ఈ ప్రశ్నపై మనమందరము ఆలోచించవలసిన అవసరమున్నది. నేను పఠించిన ఈ సూక్తిని నేను నా అనేక ప్రసంగములలో ఇతరుల ముందు ప్రవేశపెట్టుతాను. ఇస్లాం న్యాయము, నీతిని స్థాపించాలని చెప్పి ఈ ప్రామాణికమును ఈ సూక్తిలో సూచించును. అనేకులు దీని ద్వారా చాలా ప్రభావితం అగుతుంటారు. తమ అభిప్రాయములలో కూడ దీనిని వ్యక్తపరుస్తారు. కాని విద్యాపరంగా ఇతరులను ప్రభావితం చేయుట మాత్రమే మన పని కాదు. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కార్యమును ముందుకు నడిపించుటకు మనము ఖుర్‌ఆన్ ఆచరణాత్మక ఉదాహరణలను చూపవలసిన అవసరమున్నది. మీలో ఒక జమాఅత్ వ్యవస్థ ఏర్పడి యున్నది. మీరొక జమాఅత్. ఒకే హస్తమున నిలబడి, లేవడంను మీరు ప్రకటిస్తారు. మీలో పరస్పరం ఆర్థిక, సామాజిక సమస్యలలో సంప్రదించవలసి వచ్చుచుండును. మీరు తమ సమస్యలను నీతి, నిజాయితితో కొనసాగిస్తారా అని ఎవరైనా మనలను ప్రశ్నించవచ్చును. ఈ సూక్తిలో అల్లాహ్ తఆలా ప్రారంభములో "ఖిస్త్" అను పదమును, రెండవ చోట "అదల్"ను ఉపయోగించెను. దీని అర్థము సమానత్వము, సంపూర్ణ న్యాయము, గొప్ప ప్రవర్తనల ప్రామాణికము, ఏదేని పక్షపాతము నుండి పూర్తిగా దూరముండుట, ఎలాంటి పక్షపాతము లేకుండా పని చేయుట. ఈ విషయములను దృష్టియందుంచుకొని మనము మన సమస్యలను అధిగమించుచున్నామా అని మనలోని ప్రతి ఒక్కరు గమనించవలసిన అవసరమున్నది. ఈ ప్రామాణికమును స్థాపించుటకు మనము మనకు వ్యతిరేకంగా సాక్ష్యము ఇచ్చుటకు సిద్ధముగా యున్నామా ? ఈ ప్రామాణికమును స్థాపించుటకు మనము మన తల్లిదండ్రులకు వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చుటకు సిద్ధముగా యున్నామా ? ఈ ప్రామాణికమును స్థాపించుటకు మనము మన అతి సమీప బంధువులకు వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చుటకు సిద్ధముగా యున్నామా ? అతి సమీప బంధువులనగా మన సంతానము. ఈ ప్రామాణికమును స్థాపించుటకు మనము మన కోరికలను అణచివేయు సాహసము కలిగి యున్నామా ? ఆచరణలో వాటిని నిరూపించి చూపగలమా ? ఒక సంఘటన ఇట్లు గలదు. ఖాదియాన్ వ్యవసాయదారులతో తమ వంశమునకు ఒక వాజ్యము మొదలయ్యెను. వ్యవసాయదారుల పక్షములో నిజమును తెలిపి తమ వంశమునకు కలిగే ఆర్థిక నష్టమును లెక్క చేయలేదు. ఆ పేద వ్యవసాయదారులు వారు వంశమునకు చెందినవారు, భాగస్వాములు అని తెలిసి కూడ వారి సాక్ష్యముపై నిర్ణయము తీసుకోవాలని తెలిపిరి. వారు సదా నీతి, నిజాయితితోనే సాక్ష్యమిస్తారని వారికి నమ్మకముండెను. అటులనే వారు వ్యవసాయదారుల పక్షములో సాక్ష్యమిచ్చిరి.

తమను విశ్వసించేవారిలో కూడ ఈ ప్రామాణికమును వారు స్థాపించదలచిరి. పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశములను పాటించు, పుణ్యముల గొప్ప ప్రామాణికమును స్థాపించాలని వారు తమను విశ్వసించేవారి పట్ల ఆశించేవారు. అందుకే పవిత్ర ఖుర్‌ఆన్ ప్రభుత్వమును సంపూర్ణముగా స్వీకరించాలని వారు మనతో బైఅత్‌లో ప్రతిజ్ఞ తీసుకున్నారు. పవిత్ర ఖుర్‌ఆన్‌లో మరో చోట అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَلَا يَجْرِمَنَّكُمْ شَنَاٰنُ قَوْمٍ عَلٰٓى اَلَّا تَعْدِلُوْا ؕ اِعْدِلُوْا ۟ هُوَ اَقْرَبُ لِلتَّقْوٰى (అల్ మాయిదహ్: 09) అనగా ఒక జాతి పట్ల మీకున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక! న్యాయము చేయుము. అది ధర్మమునకు అత్యంత సమీపము.

ఈ విషయము గురించి హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. శత్రు దేశముల శత్రుత్వము మిమ్ములను న్యాయము నుండి దూరము చేయకూడదు. న్యాయమును పాటించుము. ఇందులోనే దైవభక్తి గలదు. శత్రువుతో సత్‌ప్రవర్తనతో వ్యవహరించుట సులభమే. కాని శత్రువు హక్కులను రక్షించుట, వాజ్యములలో నీతి, నిజాయితిని పాటించుట చాలా కష్టమైన పని. సాహస పురుషులకే ఇది సాధ్యము. ఇంకా ఇట్లనిరి. అధికులు తమ శత్రువులతో ప్రేమపూర్వకముగా చిరునవ్వుతో మాట్లాడుతారు, కాని వారి హక్కులను అపహరింతురు. ఒక సోదరుడు మరో సోదరునితో ఆప్యాయతను చూపును, కాని ఆప్యాయత ముసుగులో అతని హక్కులను అణిచివేయును. హక్కులను అణగిదొక్కి, అన్యాయముతో వ్యవహరించేవారిలో చేరకుము. నిర్ణయము చేయు అధికారము లభించినచో ప్రతి బంధుత్వమును మరచి నిర్ణయించవలెను. ఆ నిర్ణయముతో తమకు నష్టము కలిగినను లేదా తమ తల్లిదండ్రులకు నష్టము కలిగినను లేదా తమ సమీప బంధువులకు, తమ పిల్లలకు నష్టము కలిగినను న్యాయ గొప్ప ప్రామాణికములను పాటించవలెను. ఈ ఉదాహరణలను మనము పరస్పరము స్థాపించినచో మేము మాలో ఈ మార్పును కల్పించుకొని ఇస్లాం బోధనను ఆచరించి శత్రువుతో కూడ న్యాయముగా వ్యవహరించు

సాహసము కలిగియున్నామని మనము ప్రపంచమునకు తెలుపవచ్చును. తమకు వ్యతిరేకమైనను, తమ తల్లిదండ్రులకు వ్యతిరేకమైనను, తమ పిల్లలు, తమ ఇతర సమీప బంధువులకు విరుద్ధమైనను నిజమైన సాక్ష్యము ఇస్తాము. ఈ ఆదర్శములను ఎందుకు నిలుపుచున్నామనగా మేము భవిష్యత్తులో ప్రపంచమునకు మార్గదర్శనము చేయవలసి యున్నది. ఈ ఆదర్శములు లేనిచో మనము అల్లాహ్ తఆలా ఆదేశముల నుండి దూరమై తమ ప్రతిజ్ఞల పట్ల అవినీతితో వ్యవహరించువారమగుదుము.

తమ న్యాసముల హక్కును చెల్లించుచు నీతి, నిజాయితి ఈ ప్రామాణికముపై నిలుచుచు ఈ న్యాయ గొప్ప ప్రామాణికములను పొందువారమా అని ప్రతి అహ్మదీ ప్రత్యేకంగా పదవిదారులు గమనించవలసిన అవసరమున్నది. నేను పర్యటించిన కెనడాలో కూడ కొందరి పదవిదారుల గురించి న్యాయమును పాటించరని ఫిర్యాదులు అందినవి. ప్రతి శాఖ అన్ని విధాలా ఆలోచించుచు పూర్తిగా గమనించి, గ్రహించి నిర్ణయము తీసుకోవలెను. సరియైన నిర్ణయము తీసుకొను అనుగ్రహము లభించాలని అల్లాహ్ తఆలాతో దుఆ చేయుము. నిర్ణయము తీసుకునే ముందు దుఆ తప్పక చేయవలెను.

పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. وَالَّذِيْنَ هُمْ لِاَمٰنٰتِهِمْ وَعَهْدِهِمْ رٰعُوْنَ (అల్ మఆరిజ్:33) అనగా తమ వద్ద భద్రత కొరకు పెట్టిన వస్తువులను, తమ ఒప్పందములను కాపాడువారు. కేవలం కేంద్ర పదవిదారులే కాక సదర్లు, వారి కార్యవర్గ సభ్యులను ఉద్దేశించి కూడ నేను మాట్లాడుచున్నాను. న్యాయ ఆశయములను పూర్తి చేయుచున్నారా లేదా అని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. కెనడా నుండి మాత్రమే కాదు జర్మని నుండి, ఇక్కడి నుండి, ఇతర దేశముల నుండి కూడ ఇటువంటి ఫిర్యాదులు అందినవి. కనుక తమ వ్యవహారములను చక్కదిద్దుకోవలసిన అవసరమున్నది. లేనిచో న్యాయ ఆశయములను పూర్తి చేయక న్యాసము, పదవుల పట్ల నిర్లక్ష్యము చేయడమే కాక అవినీతికి పాల్పడువారగుదురు. అన్యావర్తులను తాను ఇష్టపడనని అల్లాహ్ తఆలా తెలిపెను. సేవ చేసి పుణ్యము పొందే బదులు అన్యాయములు చేసి లేదా అహంకారముతో వ్యవహరించి అల్లాహ్ తఆలా ఆగ్రహానికి గురగుదురు. అల్లాహ్ తఆలా తెలిపిన సూత్రముల మేరకు న్యాయ ఆశయములను పూర్తి చేయుచున్నారా ? అని మన పదవిదారులు పరిశీలించుకోవలెను. తమ పని పట్ల, సంబంధము ఎదురైన వారి పట్ల న్యాయమును పాటించుచున్నారా? కేవలం సదర్ కావడం లేదా కార్యదర్శి కావడం లేదా అమీర్ కావడం ఎలాంటి ప్రాముఖ్యత కలిగిన విషయం కాదు. ఎవరి క్షమాపణకు ఈ పదవులు పనికిరావు. అల్లాహ్ తఆలా మీద లేదా అతని జమాఅత్‌పై ఎలాంటి ఉపకారము కాదు. అల్లాహ్ తఆలా ఆశించిన విధముగా వీరు తమ న్యాసముల, పదవుల హక్కు చెల్లించనిచో ఎలాంటి ప్రయోజనము లేదు. కనుక నిస్వార్థముగా ప్రతి పదవిదారుడు పని చేయవలెను. ప్రతి నిర్ణయములో న్యాయ ఆశయములను పూర్తి చేయవలెను. ఏదేని విషయములో తప్పుడు నిర్ణయము జరిగినట్లు తెలిసినచో పొరపాటును ఒప్పుకొంటూ తమ నిర్ణయమును సరిదిద్దుకోవలెను. తమ ప్రవర్తనలను కూడ సరిచేసుకొనుము. وقولواللناس حسنا ప్రజలతో సత్‌ప్రవర్తనతో వ్యవహరించాలను అల్లాహ్ తఆలా ఆదేశమును గుర్తుంచకొనుము. నేను చెప్పినట్లు ప్రపంచములోని ప్రతి దేశములోని పదవిదారులు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. ప్రతి విషయములో మనము మన ఉదాహరణలను నెకొల్పవలసిన అవసరమున్నది. మన ప్రతి పదవిదారుడు ప్రత్యేకంగా ప్రతి అహ్మదీ సాధారణముగా ప్రపంచమునకు ఒక రోల్ మాడల్ కావలెను. బాధ్యత కేవలం పదవిదారులదే కాదు ప్రతి అహ్మదీయుడు బాధ్యుడని గుర్తుంచుకోవలెను. పరస్పర వ్యవహారములలో ఆదర్శవంతమైన ఉదాహరణను నెలకొల్పుట, న్యాయ ఆశయములను పూర్తి చేయుట, తమ ప్రవర్తనల గొప్ప ప్రామాణికమునకు చేరుట అతని బాధ్యత. పరస్పర సమస్యలలో సంపూర్ణముగా పక్షపాతము నుండి దూరముండుము. ఏ ఒక్క వైపు వారు పక్షపాతము చూపకూడదు. అహ్మదీయుని సాక్ష్యము, సత్యము ఒక ఉదాహరణ కావలెను. అహ్మదీ సాక్ష్యమిచ్చినచో దానిని విమర్శించే ప్రశ్న లేదని ప్రపంచము చెప్పవలెను. ఎందుకనగా వీరు సాక్ష్యము, న్యాయ ఉన్నత ప్రామాణికానికి చేరినారు. మనమిలా చేసినచో మన ఉపన్యాసములలో, మన ప్రచారములో మనము సత్యులము. లేనిచో ఇతరుల వలె మనము కూడ అగుదుము.

మనము మన బైఅత్ ప్రతిజ్ఞలో సకల పాపముల నుండి దూరముండు ప్రతిజ్ఞ చేసినామని ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలెను. ప్రతిజ్ఞను పట్టించుకోకపోవడం ఉద్దేశపూర్వకముగా దానిని ఆచరించకపోవడం అవినీతి అగును. ఆహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్ల ఒక నిజమైన విశ్వాసి లక్షణమును తెలుపుచు ఇట్లనిరి. ఒక వ్యక్తి హృదయములో

విశ్వాసము, అవిశ్వాసము, సత్యము అసత్యము ఏకము కాలేవు. న్యాయము అన్యాయము కూడ ఏకము కాలేవు. మరో హదీసులో వారిట్లనిరి. పదవిదారులు కూడ దీనిని గమనించవలెను. ఒక ముస్లిం వలె ఒక అహ్మదీయుడు మూడు విషయములలో అన్యాయము చేయలేడు. ఆ మూడు విషయములు ఇవి. ఒకటి అల్లాహ్ తఆలా కార్యములో వినమ్రత, రెంవడది ముస్లిమ్ మేలు, మూడవది ముస్లిములతో కలిసిమెలిసి యుండడం. న్యాయ ఆశయములను పూర్తి చేయుటకు ప్రతి అహ్మదీని అనుగ్రహించుగాక! సాక్ష్యములలో అవసరమొచ్చినచో అన్యాయమునకు పాల్పడకూడదు. జమాఅత్ ప్రతి పదవిదారుడు తమ బాధ్యతలను అర్థము చేసుకొని తమ ప్రతిజ్ఞలు, న్యాసములను పూర్తి చేసుకొని చెల్లించువారు అగుదురు గాక! తమ బాధ్యతలన్నిటిని న్యాయ ఆశయములను పూర్తి చేయుచు చెల్లించువారగుదురు గాక! ఈ అందమైన బోధన మన సంతానములో కొనసాగుగాక! ఇందుకు మనము ప్రయత్నించవలెను. తద్వారా సమయము వచ్చినప్పుడు ప్రపంచములో ఏ న్యాయమును ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాపించిరో, ఏ ఉదాహరణలను వారి సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుడు స్థాపించినారో, దేనిని వారు తమను విశ్వసించేవారితో ఆశించిరో ఆ నిజమైన న్యాయమును స్థాపించి చూపువారమగుదుము గాక! అల్లాహ్ తఆలా ఇందుకు మనలను అనుగ్రహించుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజ్ తరువాత నేను కొన్ని పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలను చదివింతును. మొదటి జనాజ గౌ॥ అద్నాన్ అహ్మద్ కుర్దియా గారిది. వీరు సీరియాలో హలబ్‌లో నివసించేవారు. 2013 సం॥లో వీరిని ఒక ఉగ్రవాద సంస్థ అపహరించి, అనంతరం హతమార్చెను.

రెండవ జనాజ గౌ॥ బషీర్ బేగం భర్త చౌధ్రీ మన్జూర్ అహ్మద్ చీమా దర్వేష్ ఖాదియాన్ గారిది. 7 నవంబర్ 2016వ తేదీన 93 సం॥ల వయసులో కొద్దిపాటి అనారోగ్యము తరువాత మృతి చెందిరి. اناللهواناالیہراجعون

మూడవ జనాజ గౌ॥ రానా ముబారక్ అహ్మద్ గారిది. వీరు లాహోర్‌లో నివసించేవారు. అనంతరం ఇక్కడికి వచ్చినారు. 5 నవంబర్ 2016 తేదీన 78 సం॥ల వయసులో మృతి చెందిరి. اناللهواناالیہراجعون

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఈ ముగ్గురి వివరములు, సద్గుణములను ప్రస్తావించిరి.

☆ ☆ ☆

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................